ఇది జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్ ప్రాంతంలో ఏటా కనిపించే దృశ్యం. చలికాలంలో ఆ ప్రాంతమంతా మంచు దుప్పటి కప్పుకొన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా జనవరిలో ఆ ప్రాంతంలో పడే మంచు వర్షాన్ని చూడటానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. యాపిల్ తోటలకు ఈ ప్రాంతం ప్రసిద్ధి.



ప్రస్తుతం గుల్మార్గ్‌లో పరిస్థితి ఇది. ఎక్కడా మంచు జాడ లేదు. ఆ ప్రాంతం మొత్తం బీడు భూమిని తలపిస్తున్నది. పర్యాటకులు రావడం లేదు. యాపిల్ ఉత్పత్తి పడిపోయింది. ప్రజలు, రైతుల జీవనోపాధి దెబ్బతిన్నది. పర్యావరణ మార్పుల ఫలితం ఇది.

మారకపోతే మరణ శాసనమే!

- పర్యావరణ మార్పులతో అనూహ్య పరిణామాలు
- అకాల వర్షాలు, తీవ్ర ఉష్ణోగ్రతలతో అతలాకుతల పరిస్థితులు
- 'అత్యంత వేడి సంవత్సరంగా' 2023 రికార్డు
- ఈ ఏడాది కశ్మీర్‌లో భారీగా తగ్గిపోయిన మంచు
- మార్పులకు అనుగుణంగా మనం మారాల్సిందే
- అవగాహన పెంచుకోకుంటే అంతరించిపోతాం
- హెచ్చరిస్తున్న పర్యావరణ నిపుణులు

గతడాది జూలైలో తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచలో జరిగిన విషాదం గుర్తుందా. 300 గడపలు.. 700 మంది ప్రజలు నివసిస్తున్న చిన్న ఊరును అర్ధరాత్రి వరద ముంచెత్తింది. చరిత్రలో కనీవినీ ఎరుగనంత కుండపోత వర్షం ఆ ప్రాంతంలో పడటంతో చెరువులు తెగి, వాగులు పొంగి.. మోరంచను తుడిచిపెట్టేసింది. మనుషులు, జంతువుల ప్రాణాలను బలితీసుకుంది. ఒక్క రోజులోనే ఊరు మొత్తం అనాథ అయ్యింది.

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): 'ప్రకృతిలో జరిగే మార్పులకు అనుగుణంగా మారే జీవులే మనుగడ సాగిస్తాయి.. లేదంటే అంతరించిపోతాయి'.. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత సారాంశం ఇది. ప్రస్తుతం పర్యావరణ మార్పులతో కలుగుతున్న విపరీత పరిణామాలకు గుల్మార్గ్, మోరంచపల్లి ఘటనలు కేవలం కొన్ని ఉదాహరణలు. ఇలాంటి విపరీత పరిణామాలు ఇంకా ఎన్నో జరుగుతున్నాయి, మరెన్నో జరుగబోతున్నాయి. వీటిని తట్టుకునేందుకు మనం సిద్ధంగా ఉంటేనే మనుగడ సాధ్యమవుతుంది. భూమి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇలా అంతరించిపోయిన జాతుల సంఖ్య దాదాపు 500 కోట్లు. ఇప్పుడు సుమారు 90 లక్షల జీవజాతులు మాత్రమే భూమిపై మనుగడ సాగిస్తున్నాయి.

మార్పును గుర్తించాలి..

భూతాపం కారణంగా ఎండాకాలం, వానకాలం, శీతాకాలం మధ్య ఉండే విభజన చెరిగిపోతున్నది. ఎండాకాలంలో వానలు కురుస్తున్నాయి. వానలు దంచికొడతాయనుకొనే జూలై, ఆగస్టులో వడగాడ్పులు కనిపిస్తున్నాయి. చలితో వణకాల్సిన డిసెంబర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజా నివేదిక ప్రకారం 2023లో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 1.48 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర పెరిగాయి. ఇది మానవ చరిత్రలోనే అత్యధిక పెరుగుదల. 'అత్యంత వేడి సంవత్సరంగా' 2023 రికార్డు నెలకొల్పింది.

అందరం సిద్ధం కావాలి..

పర్యావరణ మార్పులతో ఇప్పటికే జరుగుతున్న విపరీత పరిణామాలను ప్రభుత్వాలతోపాటు ప్రజలు క్షుణ్ణంగా గమనించాల్సిందే. ప్రకృతి విపత్తులు ఇబ్బంది పెట్టినా ప్రజలను ఆదుకునేలా ఆహార ధాన్యాల నిల్వలు, వైద్య వ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల పటిష్ఠం చేయడం వంటివాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వాల సలహాలు, సూచనలు ప్రజలు పాటించాలని స్పష్టం చేస్తున్నారు. లేదంటే మన చేతితో మనమే 'మరణ శాసనం' రాసుకున్నట్టు అవుతుందని హెచ్చరిస్తున్నారు.

అంచనా ఒకలా.. జరిగేది మరోలా

పర్యావరణ మార్పులతో కలిగే ప్రకృతి విపత్తులతో ప్రజల జీవన స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం అవుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతేడాది వానకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయని అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు అంచనా వేశారు. కానీ ఊహకందని విధంగా వడగాడ్పులు దేశవ్యాప్తంగా వందల మందిని బలిగొన్నాయి. ప్రభుత్వాలు గానీ, ప్రజలుగానీ సిద్ధంగా లేకపోవడమే ఇందుకు ఉదాహరణ. ఇలాంటి పరిస్థితుల్లో పంట ఉత్పత్తులు, ఆదాయ వనరులు దెబ్బతింటాయి.

పదేండ్లలో 10% పెరిగిన నైరుతి వానలు

సీఈఈడబ్ల్యూ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 17: వాతావరణ మార్పుల కారణంగా గడిచిన పదేండ్లలో (2012-2022 వరకు) దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల వర్షపాతం పది శాతం వరకు పెరిగింది. దేశంలోని 55 శాతం తహశీల్, ఉప జిల్లాల్లో పది శాతం పెరుగుదల నమోదయినట్టు ది కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) అనే సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా 4,500పైగా తహశీల్స్‌లో 40 ఏండ్ల వర్షపాతం డాటాను ఈ సంస్థ విశ్లేషించింది. గత దశాబ్దంలో 11 శాతం ఉప జిల్లాల్లో నైరుతి రుతుపవనాల వర్షపాతం తగ్గినట్టు గుర్తించింది. భారత ప్రభుత్వం 2024 బడ్జెట్‌కు సిద్ధమవుతున్న తరుణంలో అస్థిర వర్షపాతాల సమూనాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా ప్రణాళికలు రూపొందించేందుకు తమ అధ్యయనం ఉపయోగపడుతుందని సీఈఈడబ్ల్యూ సీనియర్ ప్రోగ్రాం అధిపతి విశ్వాస్ చితాలే తెలిపారు.

10వ ర్యాంకులో అమెరికన్ డాలర్

- మొదటి స్థానంలో కువైట్ దినార్
- 15వ స్థానానికి పరిమితమైన రుపీ
- ఫోర్బ్స్-2024 జాబితా విడుదల

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన కరెన్సీగా కువైట్ దినార్ నిలిచింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక్క దినార్ విలువ 3.25 డాలర్లుగా ఉన్నది. ఈ మేరకు అంతర్జాతీయ పత్రిక ఫోర్బ్స్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికన్ డాలర్ 10వ ర్యాంకు, ఇండియన్ రూపాయి 15వ స్థానంలో నిలిచాయి. డిమాండ్-సప్లై, ద్రవ్యోల్బణం, దేశీయ ఆర్థిక వృద్ధి, కేంద్ర బ్యాంకుల పాలసీలు తదితర అంశాలను విశ్లేషించి ఈ ర్యాంకులను కేటాయించారు.

ప్రపంచంలో శక్తిమంతమైన కరెన్సీలు-2024

కరెన్సీ	రూపాయిల్లో విలువ	డాలర్లలో విలువ	ర్యాంకు
కువైట్ దినార్	270.23	3.25	1
బహ్రెయినీ దినార్	220.44	2.65	2
ఒమనీ రియాల్	215.84	2.6	3
జోర్డానియన్ దినార్	117.1	1.41	4
జిబ్రాల్టర్ పౌండ్	105.52	1.27	5
బ్రిటిష్ పౌండ్	105.54	1.27	6
కేమన్ ఐల్యాండ్ డాలర్	99.76	1.2	7
స్విస్ ఫ్రాంక్	97.54	1.17	8
యూరో	90.89	1.09	9
డాలర్	83.1	1	10



మొక్కలూ మాట్లాడుకుంటాయ్!

టోక్యో: మనుషులు మాట్లాడుకుంటారు.. జంతువులు మాట్లాడుకుంటాయి.. ఎవరి భాష వారికి ఉంటుంది. మరి మొక్కలు మాట్లాడుకోవటం ఎప్పుడైనా చూశారా? అంటే లేదు. కానీ, ఆధారాలతో సహా నిరూపించారు జపాన్ పరిశోధకులు. బయోసెన్సర్ ఆధారంతో మొక్కలు మాట్లాడుకోవటాన్ని వీడియో తీశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సదరు మొక్క పక్కనుండే వేరే మొక్కతో సంభాషించటాన్ని చిత్రీకరించారు. 1980ల్లోనే మొక్కలు మాట్లాడుకుంటాయని శాస్త్రవేత్తలు చెప్తూవచ్చారు. అయితే, ఇప్పటి వరకు నిరూపించలేదు. జపాన్‌లోని సైతామా వర్సిటీ పరిశోధకులు.. టమాట మొక్కపై దాడి జరిగే క్రమంలో దానికి ఉన్న ఆకులు కాల్షియం సిగ్నల్స్(హెచ్చరిక సందేశాలు)ను వేరే మొక్కకు చేరవేయటాన్ని గుర్తించారు.

కరోనా 2.0తో డ్రాగన్ ఆటలు!

- జీఎక్స్_పీ2వీపై చైనా ప్రయోగాలు?!
- ఎలుకల్లో టెస్ట్ చేసినట్టు అనుమానం
- ఎనిమిది రోజుల్లోనే మరణించిన ఎలుకలు
- ఊపిరితిత్తులు, కండ్లు, మెదడు దెబ్బతిని మృతి
- ఈ వైరస్‌తో 100% మరణాలు: శాస్త్రవేత్తలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): యావత్తు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ పుట్టుకకు చైనానే కారణమంటూ అనుమానాలు కొనసాగుతున్న సమయంలో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. కరోనా జాతికి చెందిన మరో ప్రమాదకర వైరస్‌పై (జీఎక్స్_పీ2వీ) చైనాకు చెందిన పరిశోధకులు ఓ రహస్య ల్యాబ్‌లో ప్రయోగాలు చేస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో వెలువడ్డ కథనాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఈ వైరస్ సోకితే మరణాల రేటు 100 శాతంగా ఉన్నట్టు తెలియడం ఆందోళన కలిగిస్తున్నది.

ఐదురోజుల్లో నడవలేని దుస్థితికి

అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. కరోనాకు కారణమైన సార్స్-కొవ్-2 రకానికి చెందిన జీఎక్స్_పీ2వీ అనే ఉపరకంపై చైనా పరిశోధకులు రహస్యంగా ప్రయోగాలు చేస్తున్నారు. మలేషియన్ పాంగోలిన్స్ జంతువుల్లో 2017లో గుర్తించిన జీఎక్స్‌కు మ్యుటేషన్‌గా ఈ వైరస్‌ను భావిస్తున్నారు. రహస్య ల్యాబ్‌లో ఈ వైరస్‌ను తొలుత కొన్ని ఎలుకలపై పరిశోధకులు ప్రయోగించినట్టు తెలుస్తున్నది. ఈ వైరస్ ప్రభావంతో ఎలుకల ఊపిరితిత్తులు, కండ్లు, ఎముకలు, శ్వాసనాళం, మెదడు పూర్తిగా దెబ్బతిని కేవలం ఐదురోజుల్లోనే అవి నడవలేని స్థితికి చేరినట్టు సమాచారం. అత్యంత బలహీనంగా మారిన ఆ ఎలుకలు వైరస్ ప్రభావానికి గురైన ఎనిమిది రోజుల్లోనే మరణించినట్టు నివేదికలు వెల్లడించాయి. ఒకవేళ ఈ వైరస్ మనుషులకు సోకినట్లైతే, దాదాపుగా ఇవే లక్షణాలు ఉండొచ్చని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చైనాలో జనాభా క్షీణత

ఒకప్పుడు జనాభాలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్న చైనాలో ఇప్పుడు జనాభా సంఖ్య ఏటేటేడు తగ్గుతుండటంతో పాలకుల్లో ఆందోళన నెలకొంది. ఆ దేశంలో వరుసగా రెండో ఏడాది కూడా జనాభా తగ్గుదల నమోదైంది. గత ఏడాది జనాభా అంతకు మునుపటి ఏడాదితో పోలిస్తే 20.08 లక్షలు తగ్గి 140.97 కోట్లకు చేరింది. కాగా, ప్రపంచ జనాభా సంఖ్యలో గత ఏడాదే భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించిన సంగతి తెలిసిందే.

గ్లకోమాను గుర్తించే కాంటాక్ట్ లెన్స్‌లు!

న్యూఢిల్లీ: భారత్ సహా అనేక దేశాల్లో చాపకింద నీరులా విస్తరిస్తున్న కంటి వ్యాధి 'గ్లకోమా'. సరైన సమయంలో దీనిని గుర్తించి..వైద్య చికిత్స అందించకపోతే అంధులుగా మారటం ఖాయం. ఈ సమస్యకు పరిష్కారంగా 'గ్లకోమా' వ్యాధిని వెంటనే గుర్తించే 'కాంటాక్ట్ లెన్స్'ను బ్రిటన్, టర్కీ సైంటిస్టులు అభివృద్ధి చేశారు. ప్రపంచంలో సుమారుగా 7 కోట్ల మంది గ్లకోమా బారిన పడ్డారని సమాచారం. ఇందులో సగం మందికి తమ కంటి సమస్య ఏంటో స్పష్టంగా తెలియదట! ఎప్పుడైనా కంటి పరీక్షకు వెళితే.. అప్పుడు వారికున్న గ్లకోమా వ్యాధి బయటపడుతున్నది. అయితే వారి కండ్లకు అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతున్నదని సైంటిస్టులు తెలిపారు. సరికొత్త రకం 'కాంటాక్ట్ లెన్స్'లను వారు అభివృద్ధి చేశారు. మైక్రో సెన్సర్లు అమర్చిన ఈ కాంటాక్ట్ లెన్స్‌లు కంటిలో వచ్చే సున్నితమైన మార్పులను సైతం సులభంగా గుర్తించి, ఆ సమాచారాన్ని వైద్యులకు కూడా పంపుతుందట. దీంతో సమస్య వెంటనే బయటపడుతుందని సైంటిస్టులు పేర్కొన్నారు.

వాతావరణ మార్పులతో అనర్థమే

- 2050 నాటికి 1.45 కోట్ల మంది మృతి
- 12.5 ట్రిలియన్ డాలర్ల నష్టం కూడా
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం హెచ్చరికలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో), హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): వాతావరణ మార్పులతో రానున్న 25 ఏండ్లలో భారీ అనర్థాలు జరిగే ప్రమాదమున్నదని వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) హెచ్చరించింది. భూతాపంతో ఉష్ణోగ్రతలు 2.5 నుంచి 2.9 డిగ్రీల సెంటిగ్రేడ్ మేర పెరిగితే వరదలు, కరువులు, వేడి గాలులు, ఉష్ణమండల తుపానులు, కార్చిచ్చులు సంభవించవచ్చని, సముద్ర మట్టాలు పెరుగొచ్చని అంచనా వేసింది. దీంతో 2050నాటికి 1.45 కోట్ల మంది మృత్యువాత పడొచ్చని, 12.5 ట్రిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఒక్క వరదల కారణంగానే 85 లక్షల మంది ప్రాణాలు కోల్పోతారని, కరువులతో మరో 32 లక్షల మంది విగతజీవులుగా మారుతారని తెలిపింది. వేడి గాలుల కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు 2050నాటికి 7.1 ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లవచ్చని డబ్ల్యూఈఎఫ్ అంచనా వేసింది.



PVR INOX
CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | ATRIUM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

AMB CINEMAS GACHHIBOWLI

PRASADS MULTIPLEX NTR GARDENS

BALANAGAR | CHANDANAGAR

PLATINUM GACHHIBOWLI | AMEERPET

AMR MALL - MOULALI | TIVOLI SECUNDERABAD

PVR S2 CINEMAS {Warangal} | INOX ORCHID MALL {Gulbarga}
INDRA CINEMAS SAPNA MALL {Bidar} MIRAJ CINEMAS {Raichur}.

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పీవిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | Cinépolis లాలా మాల్ - కూకట్‌పల్లి | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX సత్వనెక్స్ట్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | ఎఎఎ - అమీర్‌పేట్ | ఎఎంబి - గచ్చిబౌలి | లక్ష్మీకళ - మూసాపేట్ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి | PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఏషియన్‌రాధిక - కాప్రా | సినీప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | JP జెపి ఎ/సి - చందానగర్ | లక్ష్మణ్ ఎ/సి - వరంగల్ | తిరందాజ్ - కరీంనగర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

EMOTIONAL ACTION ENTERTAINER నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పీవిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinépolis సుధ - శాలిబండ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | INOX సత్వనెక్స్ట్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి | PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఏషియన్‌రాధిక - కాప్రా | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | JP జెపి ఎ/సి - చందానగర్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB/0058

నోటిఫికేషన్

దిగువ తెలిపిన ప్రకారం కేటగిరీల కొరకు దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్‌లో గతి శక్తి యూనిట్ కొరకు నెలవారీ పారితోషికం ప్రాతిపదికన నియమించుట కొరకు విశ్రాంత రైల్వే సిబ్బంది నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

క్ర.సం.	డిపార్ట్‌మెంట్	కేటగిరీ	అవసరమైన సిబ్బంది సంఖ్య
1.	సివిల్ ఇంజినీరింగ్	SSE/Works	01 (ఒకటి)
		SSE/P.Way	01 (ఒకటి)
		పూర్తి మొత్తం	02 (రెండు)

1. సవివరమైన నోటిఫికేషన్ www.scr.indian.railways.gov.in-About us-Divisions-Hyderabad Divisionలో లభిస్తుంది మరియు దరఖాస్తును https://forms.gle/8GsxjuHcyiq5K4Tq5 ద్వారా దాఖలు చేయవచ్చును.
2. దరఖాస్తు చివరి తేది: 12-02-2024
3. ఆన్‌లైన్ దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుంది. గడువు తేదీ తరువాత అందిన మరియు అర్హతలేని దరఖాస్తు అంగీకరించబడదు.

A0065 డివిజినల్ పర్సనల్ ఆఫీస్ (Co-ord), హైదరాబాద్